




బాపుగారు
సంపూర్ణంగా
అక్షరాభిషేకం
చేసిన

రమణగారి
ఏకైక
రచన
ఈ
శృంగార శాఖా చంక్రమణం
తొలిసారి

రచన ఇంటింటిపత్రిక

జన్మదిన ప్రతిష్ఠాత్మక ప్రత్యేక
సంచిక (ఫిబ్రవరి, 2000) లో
ప్రచురితం!



దంపతులైన ప్రతి ఒక్కరూ ముళ్లపూడి వెంకట రమణగారి ఈ 'శృంగార శాఖా చంక్రమణం' చదివి, ఆస్వాదించి అమందానంద కందళిత హృదయారవిందులై ఇతర దంపతులచేత కూడా చదివించి తీరాల్సిన రమణీయ రచన ఇది! అందుకే ఈ పుస్తకం కావలసినవారు కనీసపక్షం 10 కాపీలు - కొనాలి - ఒకటి మీకూ, మిగిలిన తొమ్మిదీ మీ స్నేహితులకూ, బంధువులకూ బహూకరించడానికి! 10 కాపీలూ ₹500/-లకే లభ్యం! ఎమ్.ఒ./మల్టీసిటీ చెక్/డి.డి. ద్వారా ₹500/- పంపితే, ఖర్చులు భరించి, రిజిష్టర్డు పోస్టులో పంపబడగలవు. వి.పి.పి పద్ధతి లేదు!

Cheque/DD to be drawn in favour of "VAHINI BOOK TRUST" payable at "HYDERABAD"
and sent to : Vahini Book Trust, 1-9-286/2/P, Vidyanagar, Hyderabad - 500 044

# పుస్తక ప్రియులకు మహదవకాశం

| | కథా సంపుటాలు - సంకలనాలు | రచయిత | | అసలు ధర | తగ్గింపు ధర |
|---|---|---|---|---|---|
| 1. | రసికరాజ తగువారము కామా? | వసుంధర | ... | రు. 72-00 | రు. 60-00 |
| 2. | 'రచన' కార్టూన్లు | 79 మంది కార్టూనిస్టులు | ... | రు. 40-00 | రు. 30-00 |
| 3. | కాశీభట్ల వేణుగోపాల్ కథలు | కాశీభట్ల వేణుగోపాల్ | ... | రు. 50-00 | రు. 40-00 |
| 4. | బ్రెయిన్ డ్రెయిన్ (అను) అమెరికా మజిలీ కథలు | కవన శర్మ | ... | రు. 75-00 | రు. 60-00 |
| 5. | **కథామహల్ - 2002** | 38 మంది రచయితలు | ... | రు. 116-00 | రు. 95-00 |
| 6. | కలకాలం నిలిచేది | తటవర్తి రామచంద్రరావ | ౨... | రు. 150-00 | రు. 130-00 |
| 7. | దిగంతం *(నవల)* | కాశీభట్ల వేణుగోపాల్ | ... | రు. 40-00 | రు. 30-00 |
| 8. | మంచుపూవు *(నవల)* | కాశీభట్ల వేణుగోపాల్ | ... | రు. 40-00 | రు. 30-00 |
| 9. | చిరునవ్వు వెల ఎంత? *(హాస్య కథలు)* | వసుంధర | ... | రు. 150-00 | రు. 130-00 |
| 10. | హంసగీతం *(చారిత్రాత్మక నవల)* | వివినమూర్తి | ... | రు. 100-00 | రు. 80-00 |
| 11. | ఈతరం స్త్రీ *(నవల)* | అర్నాద్ | ... | రు. 80-00 | రు. 70-00 |
| 12. | **కథావాహిని - 2003** | 32 మంది రచయితలు | ... | రు. 100-00 | రు. 80-00 |
| 13. | తపన *(నవల) (రెండవ ముద్రణ)* | కాశీభట్ల వేణుగోపాల్ | ... | రు. 60-00 | రు. 50-00 |
| 14. | శ్రీరాముని దయచేతను.. *(నవల)* | వసుంధర | ... | రు. 100-00 | రు. 80-00 |
| 15. | **కథావాహిని - 2004** | 34 మంది రచయితలు | ... | రు. 100-00 | రు. 80-00 |
| 16. | పసిడి మనసులు | జి. జానకీశాస్త్రి | ... | రు. 50-00 | రు. 40-00 |
| 17. | **కథావాహిని - 2005** | 30 మంది రచయితలు | ... | రు. 100-00 | రు. 80-00 |
| 18. | 'రచన' అనువాద కథలు | 30 మంది రచయితలు | ... | రు. 150-00 | రు. 130-00 |
| 19. | 'రచన' అనువాద నవలలు | ముగ్గురు రచయితలు | ... | రు. 150-00 | రు. 130-00 |
| 20. | సాలెగూడు www.utopia.com *(నవల)* | డా॥ చిత్తర్వు మధు | ... | రు. 50-00 | రు. 40-00 |
| 21. | **కథావాహిని - 2006** | 27 మంది రచయితలు | ... | రు. 100-00 | రు. 80-00 |
| 22. | కథాప్రహేళిక కథలు | వివిన మూర్తి | ... | రు. 100-00 | రు. 80-00 |
| 23. | ఔనా...! *(నవల)* | డా॥ చిత్తర్వు మధు | ... | రు. 80-00 | రు. 70-00 |
| 24. | చంద్ర కార్టూన్లు | చంద్ర | ... | రు. 120-00 | రు. 100-00 |
| 25. | విలువల వెల ఎంత? | ఎలక్ట్రాన్ | ... | రు. 150-00 | రు. 130-00 |
| 26. | ఐసిసియు *(నవల)* | డా॥ చిత్తర్వు మధు | ... | రు. 100-00 | రు. 80-00 |
| 27. | వీరవిక్రమార్కము (అను) బొమ్మలు చెప్పిన కథలు | పాలెపు బుచ్చిరాజు | ... | రు. 80-00 | రు.70-00 |
| 28. | **కథావాహిని - 2007** | 26 మంది రచయితలు | ... | రు. 130-00 | రు. 110-00 |
| 29. | **కథావాహిని - 2008** | 24 మంది రచయితలు | ... | రు. 130-00 | రు. 110-00 |
| 30. | అందేవ్ కథలు | అందే గోపాలకృష్ణమూర్తి | ... | రు. 150-00 | రు. 130-00 |
| 31. | **కథావాహిని - 2009** | 36 మంది రచయితలు | ... | రు. 150-00 | రు. 130-00 |
| 32. | మా కుటుంబం *(హాస్యరచనా తోరణం)* | కవనశర్మ | ... | రు. 150-00 | రు. 130-00 |
| 33. | కోతి రాతలు *(ఇకిలింపుల హాస్య కదంబం)* | కవనశర్మ | ... | రు. 50-00 | రు. 40-00 |
| 34. | **కథావాహిని - 2010** | 28 మంది రచయితలు | ... | రు. 150-00 | రు. 130-00 |
| 35. | అగ్నిమాల *(పిల్లల బొమ్మల జానపద నవల)* | దాసరి సుబ్రహ్మణ్యం | | రు. 60-00 | రు. 50-00 |
| 36. | మృత్యులోయ *(పిల్లల రంగుల బొమ్మల జానపద నవల)* | దాసరి సుబ్రహ్మణ్యం | ... | రు. 150-00 | రు. 130-00 |
| 37. | ది ఎపిడమిక్ - హెచ్‌వైడి వైరస్ *(నవల)* | డా. చిత్తర్వు మధు | ... | రు. 120-00 | రు. 100-00 |
| 38. | **కథావాహిని - 2011** | 21 మంది రచయితలు | ... | రు. 120-00 | రు. 100-00 |
| 39. | తెలుగు కవుల అపరాధాలు | ఇంద్రగంటి శ్రీకాంతశర్మ | ... | రు. 80-00 | రు. 70-00 |
| 40. | ఒకే ఒక్క మిథునం *(1/4 డెమిసైజు)(10 కాపీలు)* | శ్రీరమణ | ... | రు. 400-00 | రు. 300-00 |
| 41. | కపాల దుర్గం *(పిల్లల బొమ్మల జానపద నవల)* | దాసరి సుబ్రహ్మణ్యం | ... | రు. 150-00 | రు. 130-00 |
| 42. | **కథావాహిని - 2012** | 22 మంది రచయితలు | ... | రు. 150-00 | రు. 130-00 |
| 43. | కుజుడి కోసం *(నాలుగో సహస్రాబ్ది నవల)* | డా. చిత్తర్వు మధు | ... | రు. 150-00 | రు. 130-00 |
| 44. | అగ్రహారం కథలు | వేదుల సుభద్ర | ... | రు. 200-00 | రు. 180-00 |
| 45. | మన ప్రాచీన చరిత్ర - ఒక కొత్త చూపు | కవన శర్మ | ... | రు. 70-00 | రు. 60-00 |
| 46. | హంతకత్రయం *(నాలుగు నవలలు)* | దాసరి సుబ్రహ్మణ్యం | ... | రు. 180-00 | రు. 160-00 |
| 47. | రామకాండం *(1/4 డెమి సైజు)* | కవన శర్మ | ... | రు. 150-00 | రు. 130-00 |
| 48. | అజ్ఞాత శత్రువు *(నాలుగు నవలలు)* | దాసరి సుబ్రహ్మణ్యం | ... | రు. 180-00 | రు. 160-00 |

A SERVICE ORIENTED INSTITUTION ADMINISTRATED BY Y.V.S.R.S. TALPA SAI

మీకు కావలసిన పుస్తకాలను ఉదహరిస్తూ, వాటి ఖరీదుకు సరిపడా సొమ్ముకు తోడు రిజిష్టర్డు పోస్టు ఖర్చు నిమిత్తం *రూ.17/-* అదనంగా జతచేసి ఎమ్.ఓ/ మల్టిసిటీ చెక్/డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా పంపితే, ఖర్చులు భరించి కోరిన పుస్తకాలను రిజిష్టర్డు పోస్టులో పంపగలము. **V.P.P.** పద్ధతి లేదు.

DD to be drawn in favour of 'VAHINI BOOK TRUST' payable at 'HYDERABAD'

వాహిని బుక్‌ట్రస్ట్

సంపుటి : 13
సంచిక : 2
మే : 2013

రచన ఇంటింటిపత్రిక

246

పేజీలు : 100
వెల : ₹ 25/-

ముఖచిత్రం : ముళ్ళపూడిగారి 'శృంగార శాఖాచంక్రమణం' :: చిత్రకారుడు : బాపు (2013)

చిరునామా : 1-9-286/2/P; "యడ్లపాటివారి ఇల్లు" ; విద్యానగర్ (రాంనగర్ గుండు దగ్గర); హైదరాబాద్ - 500 044
ఫోన్ : (ఆ): 040 - 2707 1500 :: (ఇ): 040 - 2707 7599
*email : rachanapatrika@hotmail.com, rachanapatrika@gmail.com : Visit : www.rachana.net*

సంపాదకీయం..... 5

ప్రత్యేక రచన :: వసుంధర
రమణకృత శృంగారానందలహరి 66

## కథలు

కథాపీఠం కథ :
అవసర బంధాలు
- కవన శర్మ 32

'జ్యోతి' బహుమతి కథాపురస్కారం పొందిన కథ :
ఎల్లలులేని మమత
- గంటి సుజల 42

కథల పోటీలో ప్రత్యేక బహుమతి పొందిన కథ :
హింసా మా హింసాం గమయ...
- వి-రాగి 58

కథాపీఠం కథ :
తలోదకం
- యండమూరి సత్య కమలేంద్రనాథ్ 68

ఆహ్లాదకర కథల పోటీలో బహుమతి పొందిన కథ
పెళ్ళిసందడి
- పాలపర్తి జ్యోతిష్మతి 80

ప్రవాహం
- కె. వరలక్ష్మి 85

## సీరియల్ రచనలు

బీనాదేవీయం - బీనాదేవి 11
సరిగంగ స్నానాలు - భాగవతుల రామారావు 76
ఆకాశవాణిలో నా అనుభవాలు
- డి. వెంకట్రామయ్య 90
అమెరి'కాకమ్మ'కబుర్లు
- వంగూరి చిట్టెన్ రాజు 93

## శీర్షికలు

ఉత్తర రచన 6
పజిలింగ్ పజిల్ - 246
నిర్వహణ : సుధామ 8
సాహితీ వైద్యం
- వసుంధర 49

## అక్కడక్కడక్కడా

జ్యోతి కార్టూన్లు

వచ్చే సంచిక కథకులు :
కె.వి.రమణరావు : అరిపిరాల సత్యప్రసాద్ : ఆర్. శ్యామల

The Views, Opinions expressed and Statements made by the Writers, Authors and Readers need not necessarily be those of the Editor and Management of Rachana Entinti Patrika.
All disputes will come under the exclusive jurisdiction of respective Courts and Forums situated in Hyderabad City only.

**సలహాదార్లు**

కాళీపట్నం రామారావు
కవన శర్మ
అత్తలూరి నరసింహారావు
వసుంధర
కోడూరి శ్రీరామమూర్తి
కేతు విశ్వనాథరెడ్డి
డా. ఎన్. సురేంద్ర
వై. రాంబాబు & శాయి
డా. డి.వి.ఆర్. పూషా





**మార్కెటింగ్**

**పచిపాల మార్కెటింగ్**
3-6-136/6, స్ట్రీట్ నెం. 17
హిమయత్‌నగర్,
హైదరాబాద్-29
ఫోన్ : 040 - 40077558
మొబైల్ : 9848630702

***సంపాదకుడు***
**వై.వి.యస్.ఆర్.యస్.తల్పశాయి**
***అసోసియేట్ ఎడిటర్***
'హంసలేఖ'


***The Only Magazine Administered by Writers***




'కత్తికి రెండు వేపులా పదును ఉంటుంద'న్నది నిన్నటి నానుడి.

చిత్రకారుడి బ్రష్షు కొన్ని వందల ఉడత వెంట్రుకల సమాహారం. దాన్ని ముట్టుకుంటే ప్రేమించిన పడతి బుగ్గలా ఎంతో మృదువుగా, సుకుమారంగా ఉంటుంది. దాన్నే చిత్రకారుడు ఒకసారి ఇండియన్ ఇంకులో ముంచి కాగితం మీద చిత్రరచన చేసినప్పుడు అందమైన బాపు బొమ్మ రూపం సంతరించుకోవచ్చు – లేదా బాంబు బ్లాస్ట్ విధ్వంసాన్ని భీకరంగా చూపించనూ వచ్చును. అది ఆయా చిత్రకారులను ప్రభావితం చేసిన విషయం మీద ఆధారపడి ఉంటుంది. అంతకు మించి ఆ చిత్రకారుడి మనసు పొరలను చీల్చుకుపోయి కలుగజేసిన అలజడి, వేదనల ప్రభావంతో అతని సృష్టి ఝంఝూ మారుత ప్రభంజనంగానూ రూపాంతరం చెందవచ్చు.

అదిగో–అలాంటి అంతర్మథనంలోంచి ఉద్భవించినవే గత సంవత్సరకాలంగా చిత్రమిత్రకారుడు చంద్ర 'రచన'లో వేస్తూ వస్తున్న కార్టూన్లు! కొన్ని కొన్ని విషయాల మీద పలురకాలుగా స్పందన కలగడంతో అతని కుంచె ఒకే విషయం మీద ఒకటికి మించి కార్టూన్లను ప్రసవించింది. 'నీరు–బీరు'; 'నీరు–నటి'; 'కోట్లు–కోట్లు'; 'దోపిడీ–దోపిడీ'; రాజకీయాలు–అరాజకీయాలు' అలాంటి వాటిలో కొన్ని.

ఈ ఒరవడిలో రెండొందల పాతిక పైగా కార్టూన్లు చంద్ర కుంచె నుంచి నిప్పురవ్వల్లా ప్రభవించాయి – ప్రజ్వరిల్లాయి. కానీ 'దున్నపోతు మీద వాన కురిసిన చందాన' అన్న నానుడి కూడా మన మెరిగినదే కదా!

వాటన్నింటినీ ఒకచోట చేర్చి పుస్తక రూపంలో తీసుకువస్తున్నాము. మే డే నాటికి పాఠకులకు అందుబాటులోకి రాగలదు. కొని చూసి చదివి ఒక్క నిముషం ఆలోచించండి – అంతే చాలు!




**246**

**ఈ పత్రిక మీది! మీ అభిరుచుల మేరకు పత్రికను రూపొందించడం మా వంతు!! అభిమానించి ఆదరించడం మీ వంతు!!!**

# ఉత్తరం రచన



2013 సం॥ ఏప్రియల్ 'రచన' పత్రికను చదివాను. దానిలో రంగనాయకమ్మగారి ప్రత్యేక రచన 'నన్ను ఆదుకున్న వారిని నేను మరిచిపోను' అన్న వ్యాసము కూడా ఒకటికి రెండు సార్లు చదివాను. అందులో ఆమె అనుభూతులను మంచి, చెడులను అన్నిటిని తెలియజేసి సంతృప్తి పడినందుకు నాకు చాలా ఆనందంగా వుంది. ఈ వ్యాసములో రంగనాయకమ్మగారు ఒక అమూల్యమైన వాక్యమును కూడ వెల్లడించారు. అది – *"మద్రాసులో లీలావతిగారు చేసినట్లు కొన్ని రోజులు పోయాక, 'మీరిక వెళ్ళండి' అనలేదు"*

ఈ వాక్యమునకు పుర్వాపరములు తెలియచెప్పక ఒక అసత్యాన్ని సత్యముగా చెప్పడం జరిగింది. కాబట్టి దీనికి వివరణ ఇవ్వవలసిన బాధ్యత, ధర్మము నాకు ఉన్నది.

అసలు రంగనాయకమ్మగారితో ప్రథమ సమావేశము, దర్శనము హైదరాబాదులో భద్రంగారి ప్రెస్‌లో – (లేటు) చలసాని ప్రసాదరావు గారితో కలసి వెళ్ళటం జరిగింది. అప్పటికి రాఘవయ్యగారు 'జ్యోతి'ని వదిలి వెళ్ళి ఎంతో కాలం కాలేదు. ఆ సమయంలో 'జ్యోతి'ని నేను ఎలా సమర్థించగలనో తెలియని పరిస్థితిలో దానిని నిర్వహించటానికి పూనుకున్నాను. ఆ విధంగా – రచయితలను, రచయిత్రులను పరిచయాలు చేసుకొనేదాన్ని. అప్పటికి నాకు యద్దనపూడి సులోచనారాణిగారితో తప్ప ఏ రచయిత్రితోను ముఖా–ముఖి పరిచయం లేదు. ఆ సమయంలోనే సులోచనారాణి గారు ఒకసారి నేను హైదరాబాదు వచ్చినప్పుడు తన నివాసంలో కొందరి రచయిత్రులను ఆహ్వానించి నాకు పరిచయం చేసినారు. అప్పటికి సులోచనారాణిగారితో నాకు రాఘవయ్యగారితో కలసి వచ్చి వెళ్ళడంతో ఆ రకంగా పరిచయముంది. ఆ రోజు అక్కడకు వచ్చిన రచయిత్రులందరు కూడా సాదరంగా వారి అభిమానము నాపట్ల చూపించారు. అలా పరిచయమైన వారిలో క్రమక్రమంగా వాసిరెడ్డి సీతాదేవిగారితో నాకు దగ్గర అనుబంధము ఏర్పడినది.

అసలు రంగనాయకమ్మగారు ఈ విషయం వ్రాయటానికి జరిగిన సందర్భంలోకి వద్దాం. అప్పుడు మద్రాసులో తెలుగువారు అన్ని రంగములలోను వారి వారి వృత్తులను చేసుకొనడం జరుగుతూ ఉండేది. అలా సినిమా రంగమునకు సంబంధించిన ఒక యువకుడు – సునీల్ చౌదరి అనే అతను – సినిమాను తీయవలెను అనే కోరికతో ఉన్నాడు. అప్పటికే అతను రెండు, మూడు సినిమాలలో భాగస్వామిగా కూడా ఉండటం జరిగింది. అప్పుడు అతను ఇంకొక పార్టనర్ కూడా ఉంటే బాగుండునని ఆలోచనలో ఉన్నాడు. సునీల్ చౌదరి మాకు సన్నిహిత మిత్రుడైన ఒక కుటుంబమునకు సమీప బంధువు. అదే సమయములో మా అన్నగారికి కూడా సినిమా తీయాలనే ఆలోచనతో ఉండటంతో వీరిద్దరిని మా సన్నిహిత మిత్రులు కలిపి వారి ఆలోచనలతో ఒక సినిమా తీద్దాము అనే నిర్ణయానికి వచ్చారు. అప్పుడు కథాపరంగా దేనిని సినిమా తీయాలి అని చర్చించుకుని రంగనాయకమ్మ గారి బలిపీఠం తీయడానికి నిర్ధారించుకున్నారు. ఆ తరువాత రంగనాయకమ్మగారితో ఉత్తర, ప్రత్యుత్తరాల ద్వారా ఆ నవలను సినిమాగా తీయటానికి రంగనాయకమ్మగారు ఆమోదించటం జరిగింది. ఇంతలో ప్రొడ్యూసర్స్‌కి మరొక ఆలోచన కూడ వచ్చింది – డైలాగ్స్ కూడా రంగనాయకమ్మగారే రాస్తే బాగుంటుంది కదా అని. ఆమెను సంప్రదించటం కూడా జరిగింది. అప్పుడు రంగనాయకమ్మగారు డైలాగ్సు వ్రాయాలంటే కొంతకాలము మద్రాసులో ఉంటేగాని జరగదు. అందువలన ఆమె

**నెల నెలా రెండు కథలకు, చెరో అర్థ వెయ్యిన్నూట పదహారు రూపాయలు బహుమతి!**

*శ్రీ జనార్దన మహర్షి తెలుగు చలనచిత్రరంగ రచయితగా అందరికీ సుపరిచితులు. 'వెన్నముద్దలు' రచయితగా సాహితీప్రియుల నాకట్టుకున్నారు. 'గుడి' (నవల), 'నాకు నేను రాసుకున్న ప్రేమలేఖ' (విలక్షణ రచన), కవిగానే కన్నుమూస్తా (కవితలు) – నేరుగా, పుస్తక రూపంలో ప్రచురించారు. 'గుడి' నవల ఆధారంగా మంచి అభిరుచితో 'దేవస్థానం' చిత్రాన్ని స్వీయ దర్శకత్వంలో నిర్మించారు. దాన్ని చూసిన ఓ మిత్రుడు 'సినిమా అంటూ తీస్తే ఇలాంటి సినిమానే తీయాలి' అన్నాడు. అదీ ఆ సినిమా స్థాయి!*

*ఆయన ప్రతీ నెలా 'రచన'లో ప్రచురింపబడే కథల (అనువాద కథ; కథాపీఠం కథలు మినహాయించి)లో రెండింటికి చెరో అర్థ వెయ్యిన్నూటపదహారు రూపాయల బహుమతి యివ్వ సంకల్పించారు. ఏప్రిల్, 2013 'రచన'లో ప్రచురింపబడిన –* **బృందావనం : దువ్వూరి సూర్య సుబ్రహ్మణ్య శ్రీనివాస్ ; మ్యాడ్ ఫర్ ఈచ్ అదర్ : మంత్రవాది మహేశ్వర్** *– కథలను ఈ బహుమతికి అర్హమైనవిగా నిర్ణయించడం జరిగింది. బహుమతి పొందిన కథకులకు అభినందనలు!*

*బహుమతి ప్రదాత అందజేసే చెక్కులను కథారచయితలకు త్వరలో పంపడం జరుగుతుంది.*

– సంపాదకుడు

మద్రాసు వస్తే ఒంటరిగా హోటల్‌లో ఉంచితే అనుచితముగా ఉంటుంది కనుక ఎవరి ఇంటిలోనైన అతిథిగా ఉంటే బాగుండును అనుకుని 'ఆమెను మీ ఇంటిలో ఉంచుకోవటానికి మీకు అభ్యంతరము లేదు కదా' అని నన్ను అడిగారు. నేను కూడా సాటి ఆడ మనిషి + రచయిత్రి అనే భావనతో 'నాకు అభ్యంతరము లేదు' అని చెప్పాను. అప్పుడు ఆమె మద్రాసులో టి.నగర్‌లో శివాజీ స్ట్రీట్‌లో నెం.7లో మేము ఉంటున్న ఇంటికి రావడం జరిగింది. ఇది రెండవసారి ఆమెను నేను చూడటం.

ఆ తరువాత ఆమె కార్యక్రమం ఆమె, నా పనులు నేను చేసుకుంటూ ఒకరికి ఒకరం సఖ్యతగా, స్నేహంగా ఉన్నాము. ఎన్నో విషయాలను ఒకరికి ఒకరం మాట్లాడుకునేవారం.

ఇలా జరుగుతూ ఉండగా ఒకరోజు మా స్నేహితురాలు సుగుణాదేవి ఒక రాతప్రతిని తీసుకుని వచ్చారు. అది చలంగారి జీవిత చరిత్ర అనీ, మీ పత్రిక ప్రింటు చేసే ప్రెస్‌లో బుక్ తయారు చేయించాలని తీసుకువచ్చాను అనీ చెప్పారు. అది ఆమెకు ఎలా వచ్చింది అంటే ఆమెకు చిరకాల స్నేహితురాలైన లక్ష్మీదేవిగారు, సుగుణాదేవి ఇద్దరు ఒకసారి చలంగారి ఆశ్రయానికి వెళ్ళటం జరిగింది. అక్కడ చలంగారి ఆశ్రమంలో నర్తకి అనే ఒక ఆశ్రమ ముఖ్య నిర్వాహకురాలు ఈ చలంగారి చరిత్ర అనే రచనను లక్ష్మీదేవిగారికి ఇచ్చి దీనిని ప్రింటు చేయించే బాధ్యత మీదే అని ఆమెకు అప్పగించటం జరిగిందట. దీనికి అయ్యే ఆర్థిక సంబంధమైన ఖర్చుకూడ లక్ష్మీదేవిగారు తనపైన ఉంచుకుని ఆ రచనను తీసుకురావడం జరిగింది. అలా వారి ద్వారా చలంగారి రచన నా దగ్గరకు రావటం జరిగింది. దానిని నేను మా పత్రిక ప్రింటు అయ్యే ప్రచురణా అధికారి (లేటు) శ్రీ ధనికొండ హనుమంతరావుగారికి ఇవ్వడం జరిగింది.

ఈ సమయంలో రంగనాయకమ్మగారు మా యింటిలోనే వున్నారు కాబట్టి ఆమెకు కూడ ఈ విషయం తెలిసింది. ఆ తరువాత రంగనాయకమ్మగారు చాలా తామసముతో 'ఈ పుస్తకము అచ్చు వేయడానికి నాకు తప్ప ఎవరికి హక్కు లేదు – దానిని తెప్పించండి. దానికి అధికారికత్వం నాకు తప్ప ఎవరికి లేదు' అని ఘంటాపదంగా చెప్పారు. తరువాత పురాణం సుబ్రహ్మణ్యశర్మగారికి 'ఈ విధంగా ఇక్కడ చలంగారి రచన ఉన్నది మీరు దానిని సీరియల్‌గా వేయవలెను' అని ఉత్తరము వ్రాశారు. దానికి వారు స్పందించి 'వ్రాతపతిని పంపితే చూసి చెప్పుతాను' అని తిరుగు సమాధానం వ్రాశారు. ఇప్పుడు ఆమె ఆలోచన నేను ఆ ప్రతినను తీసుకుని వచ్చి ఆమెకు ఇవ్వలేదు అనే బాధ చాలా ఎక్కువగా కలిగింది. ఆ తరువాత ఆ నర్తకిగారికి కూడా ప్రింటింగు ఆపు చేయించమని ఉత్తరం వ్రాయడం జరిగింది. ఆ నర్తకి, రంగనాయకమ్మగారికి ఏమి సమాధానం వ్రాశారో తెలియదుకాని, ఈ లక్ష్మీదేవిగారికి, సుగుణాదేవిగారికి మాత్రం 'మీరు అర్జెంటుగా ప్రింటు చేయించవలెను' అని చెప్పారట (సాక్ష్యం సుగుణదేవిగారు ఉన్నారు).

ఇక్కడ నా చేతికి వచ్చిన నాది కాని వస్తువును నేను రంగనాయకమ్మగారికి ఎలా ఇవ్వగలను? అలా చేయలేదన్న విషయాన్ని ఆమె భరించలేక ఆ రోజుకు తను చాలా బాధపడి ఆ రాత్రికి నా ద్వారా తనకు పరిచయమున్న స్నేహితుల కుటుంబానికి ఫోను చేసి 'నన్ను అర్జంటుగా మీ ఇంటికి తీసుకువెళ్ళండి' అని ఒకటికి, రెండుసార్లు ఒత్తిడి చేస్తూ ఫోన్లు చేసారు. వారికి కూడా ఇక్కడ ఉన్న విషయము ఏమి తెలియదు. సందర్భం ఏమిటో తెలియకపోయినా నామీద, ఆమె మీద ఉన్న గౌరవంతో ఆ భార్యాభర్తలు ఇద్దరు ఒక ఆటో తీసుకుని వచ్చారు. వారు పైకి రాగానే వారితో కలసి తన లగేజి తీసుకుని కిందికి వెళ్ళారు రంగనాయకమ్మగారు.

అయితే నేను పెదవి విప్పలేదు. కారణం ఆ చిన్న ఇంటిలోనే ఒక గదిలో ఆడిట్ చేయటం కోసం ఒక ఆడిటరు, ఆయన అసిస్టెంట్ – ఇద్దరు పనిచేస్తున్నారు. అలా రాత్రులు కూడా పనిచేయవలసిన అవసరం ఏమిటి అని సందేహం రావచ్చు. పత్రికలకు ఎ.బి.సి. మెంబరుషిప్పు ఉన్న పత్రికలకు వరుసగా 3 ఆడిట్‌లకు సబ్‌మిట్ చేయకపోతే మెంబరుషిప్పు కాన్సిల్ అవుతుంది. తరవాత దాన్ని పొందాలంటే చాలా కష్టతరంగా వుంటుంది. ఆ స్థితిలో ఉన్నటువంటి మా పత్రికను ఆడిట్ చేయటానికి సమ్మతించి పగలు, రాత్రి కూడ పనిచేసి 7 రోజులలో దానిని నాకు అప్పగించారు.

అలా వారు ఇంట్లో ఉండటం వలన నేను రంగనాయకమ్మగారిని ఉండమంటే ఆమె ఆ కోపంలో ఏమి మాట్లాడతారో వారి ముందు బాగుండదు అని నేను నోరు మెదపలేదు. సభ్యత, సంస్కారము ఉన్న వాళ్ళము ఎవ్వరము మన మధ్య ఉన్న విభేదాలను ఇతరుల దగ్గర ప్రదర్శించుకోము. ఆమె సంస్కారవంతురాలే గనక అయితే నా స్నేహితులైన వాళ్ళను పిలిచి వారి ఇంటికి ఆమె వెళ్ళడం ఏమిటి? నేను ఆ రచనను ఆమెకు ఇవ్వకపోవటము అనేది ఆమెకు చేసిన అన్యాయమో, ద్రోహమో అని తలిస్తే 'ఇలాంటి వారి మధ్య నేను ఉండలేను. కాబట్టి నన్ను ఎక్కడికైనా పంపించండి' అని అడిగి వుంటే బాగుండేది. తను చేసిన ఈ కార్యానికి 'ఇక మీరు వెళ్ళండి' అని నేను అన్నానని పత్రికా ముఖంగా చెప్పగలిగినందుకు ఆవిడ విజ్ఞతకే వదిలివేస్తున్నాను.

చిన్న మెరుపు – అప్పట్లో కొందరు స్నేహితులు నన్ను జోక్ చేసేవారు. రంగనాయకమ్మగారిని ఇంటిలో ఉంచుకొన్నందుకు మీకు పద్మభూషణ్ ఇవ్వాలి అని అంటూ ఉండేవారు. రామాయణ మహాకావ్యములాంటి రచనను విష వృక్షములాగా చిత్రించిన సాహసము, స్థాయి, సమర్థత అన్నీ ఉన్న రచయిత్రికి నాపైన వేసినది పిచ్చుక మీద బ్రహ్మాస్త్రంలాగా ఒక అభాండము లాంటిది. అయినా కాకి బంగారానికి ఉన్న మెరుపులాగా ఈ అభాండంలో ఉన్న నిజం కూడ అలాంటిదే!

*– లీలావతి (13-04-2013 : హైదరాబాదు)*

*(ఈ చర్చ ఇక కొనసాగించలేము. – సం॥)*

రచన ఇంటింటి పత్రిక

# అవసర బంధాలు

కథాపీఠం

**స్వాతంత్ర్యం జన్మహక్కు - పిల్లలకీ, పెద్దలకీ కూడా!** - వసుంధర

**"అత్తయ్యా!** నేనూ మీ అబ్బాయి, పిల్లల్ని తీసుకొని అల్లా టాంకుబండ్ మీద తిరిగి, దార్లో ఏదో తినేసి వస్తాం. మీరు వంట చేయవద్దు. మా కోసం ఎదురు చూస్తూ కూర్చోకండి" అంది రమ.

"నాకు, మీ మావగారికి ఎల్లాగూ వండాలి కదా! మరో రెండు కూరముక్కలు తరిగి మరో గుప్పెడు బియ్యం పడేస్తాను. నాకే ఇబ్బందీ లేదు" అంది పార్వతి.

"పొద్దున్న బయటికి వెళ్తాం అంటే అడ్డు పడ్డావు. ఇప్పుడు పడకు. నాకు లక్ష్మికి బర్గర్లు, మంచూరియాలు, బిర్యానీలు ఇష్టం. నీకు, తాతకి సయించవు. అందుకని మీరు మాతో రారు. ఇంట్లో వండవు. అంతా నీ ఇష్ట ప్రకారమే జరగాలి" అన్నాడు మనవడు శివ.

పార్వతి భర్త పేరు శివరావు. కొడుకు రమేశ్ తన కొడుక్కి తండ్రి పేరే రావు లేకుండా పెట్టాడు. అందుకని పార్వతి దగ్గర ఏమాట్లైనా అనగల చనువుంది.

కూతురికి పార్వతి పేరు పెడ్తానంటే ఆమె వద్దంది.

"శివుడు చెల్లెలు, లక్ష్మీదేవి. ఆ పేరు పెట్టు" అంది.

రమేశ్ దేవిని కత్తిరించి లక్ష్మి అన్న పేరు పెట్టాడు కూతురికి. లక్ష్మి, శివ తల్లీ తండ్రిలనే కాక తాత మామ్మలని కూడా నువ్వనే అంటారు – రమ, రమేశ్ నువ్వనడం వలన. రమేశ్ తల్లిని నువ్వన్నా, తండ్రిని మీరని సంబోధిస్తాడు.

"ఇన్నాళ్లూ ఏం చేసి పెడ్తే అది నోరు మూసుకొని అందరూ తినేవారు. పిల్లలు హాస్టళ్లల్లో చేరాక అందరికీ నా వంట నచ్చడం మానేసింది" అని గొణుక్కుంది పార్వతి.

"నాకు నచ్చదని చెప్పే ధైర్యం లేదు కదా అని వాళ్లకా ధైర్యం ఉండకూడదంటే ఎల్లా?" అని శివరావు హాస్యమాడి సంభాషణ ధోరణి మార్చాడు.

"మీకు ధైర్యం ఎందుకుట! మీక్కావలసినవి అమర్చి పెడ్తుంటే" అంది పార్వతి.

చిన్నలు నవ్వుకుంటూ బయటికి వెళ్లారు.

మొగుడికి అన్నం వడ్డించి తన కంచంలో వడ్డించుకొంటూ, "వీళ్లు పూర్వంలా లేరండి. నన్నూ, మిమ్మల్ని అప్పుడప్పుడు విసుక్కుంటున్నారు. తల్లిని విసుక్కోవడం – అందరిళ్లల్లో ఉండేదే కాని, రమేశ్ మిమ్మల్ని విసుక్కోవటం – అది చూసి పిల్లలు అనుకరించటం నాకు బాధ వేస్తోంది. మనం మన ఊళ్లో సంసారం ఎత్తి పెట్టేసుకొని ఇక్కడకి వచ్చి తప్పు చేసామేమో!" అనిపిస్తోంది అంది పార్వతి.

పార్వతి, శివరావులు హైదరాబాద్‌లో ఉంటున్న కొడుకు దగ్గరకి, నాలుగు సంవత్స రాల క్రితం వచ్చారు.

తండ్రి ఉద్యోగరీత్యా, శివరావు చిన్నతనం అంతా విశాఖ పట్నంలో గడిచింది. మెకానికల్ ఇంజనీరుగా రాష్ట్రం అంతటా తిరిగాడు. ఉద్యోగం విరమించాక తన తాత తండ్రుల ఊరైన మచిలీపట్నంలో, ఆ పాత ఇల్లు బాగుచేయించుకొని స్థిరపడాలని నిర్ణయించుకొన్నాడు.

ఆ విషయం రమేశ్‌కి చెప్తే, "మీరు ఎప్పటికైనా నా దగ్గర ఉండాల్సినవారే! తాతగారు చివరి రోజుల్లో బందరులో ఉండగలిగారా? తాతగారూ, మామ్మా, ఆరోగ్యం విషయంలో అధైర్యం వచ్చేసరికి మన దగ్గరకి వచ్చేసారు. వాళ్లు వచ్చి మనతో ఉండే వరకు మీరూరుకోలేదు. వాళ్ల అనారోగ్యాల కారణంగా రెండు మూడు సార్లు మీరు బందరు వెళ్లి ఎక్కువ రోజులు ఉండాల్సి వచ్చేసరికి మీ రిబ్బంది పడ్డారు కదా" అన్నాడు.

శివరావు ఒకసారి నెల మరోసారి పదిహేను రోజులు సెలవు పెట్టాల్సి వచ్చింది. భార్యని కొడుకుని వదలిపెట్టి వెళ్లటం ఇబ్బంది అయింది. అప్పుడు –

"విశాఖపట్నంలో పెద్ద పెద్ద ఆస్పత్రులున్నాయి. డాక్టర్లు ఉన్నారు. నాకు ప్రభుత్వం ఇచ్చే క్వార్టర్సు పెద్దది. మీరుండటానికి

కవనశర్మ

ఇబ్బంది ఉండదు" అంటూ నచ్చచెప్పి తల్లి దండ్రులని తన దగ్గరికి తెచ్చుకొని చివరిదాకా వారిని చూసుకొని కడతేర్చాడు.

రమేశ్, "మీరు బందర్లో ఇల్లు అమ్మేయండి. అయినకాడికి ఇక్కడ మనం మూడు పడక గదుల ఫ్లాట్ కొనుక్కుందాం. బందరులో పోర్టు వస్తోందని ధరలు పెరుగు తాయని కూర్చోవద్దు. అక్కడ ధర రెండింతలయ్యే కాలంలో ఇక్కడ కొనాల్సిన ఫ్లాట్ ధర మూడింతలు అవుతుంది" అని నచ్చచెప్పాడు.

ఆ కారణంగా పార్వతి, శివరావులు బందరులో స్థిరపడే ఆలోచన వదలుకొని, తాతలనాటి ఇల్లు అమ్ముకొని, బంధాలు తెంపుకొని హైదరాబాద్ చేరారు. అప్పుడు శివ తొమ్మిదో తరగతి లోను, లక్ష్మి ఏడవ తరగతిలోను ఉన్నారు. రమేశ్ చెప్పినట్టే తండ్రి ఇల్లు అమ్మి తెచ్చిన డబ్బుకి తను లోను తీసుకున్న డబ్బు చేర్చి ఫ్లాట్ కొన్నాడు. ఒక మారుతి కారు, ఒక కలర్ టి.వి కూడా కొన్నాడు.

"ఆ టి.వి. తాతగారి కోసం, మామ్మ కోసం – మీ కోసం కాదు" అని పిల్లలకి ఖచ్చితంగా చెప్పాడు.

రమ, రమేశ్‌లు ఉద్యోగాలు చేస్తూ పని తొందరలలో ఉంటే, వంటా వార్పు పార్వతి చేసేది. కారు తుడవటం, కడగటం, పెట్రోలు పోయించటం, చక్రాల్లో గాలి పెట్టించటం, కూలెంట్ లిక్విడ్ మట్టం చూసుకోవడం శివరావు చూసేవాడు. కొడుకుకి, కోడలుకి పిల్లలకి లంచ్ డబ్బాలు సర్ది ఇచ్చాక భార్యాభర్తలిద్దరు ఇంటికి వెచ్చాలు, కూరలు తెవటం, టీవీ చూడటం, న్యూస్ పేపర్లు చదవటం చేసాక భోంచేసి నిద్ర చేయటం అలవాటు చేసుకొన్నారు. సాయంత్రం పిల్లలు బడినుంచి, ఆ తరువాత కొంచెం ఆలస్యంగా రమేశ్, రమలు వచ్చేసరికి టిఫిను చేసి, టీ ఫ్లాస్కులో పోసి ఉంచేది పార్వతి. శివరావు నడకకి పోయి వచ్చేవాడు.

శని ఆది వారాల్లో రవీంద్ర భారతిలో సాహిత్య సభలకో, శంకర మఠానికో శివరావు, పార్వతి వెళ్లేవారు. రమేష్, రమ ఎప్పుడైనా పిల్లలని తీసుకొని టాంక్ బండ్‌కో, హోటల్‌కో వెళ్లే వారు. రాత్రిళ్లు సాధారణంగా రమే వంట చేసేది.

"హోటల్ తిండి ఆరోగ్యం చెడగొడ్తుంది" అని పార్వతి అడ్డు పడ్తే కొడుకు, కోడలు ఆ ప్రోగ్రాం కాన్సెల్ చేసేవారు. పిల్లలు టి.వి. చూడాలంటే తాత అనుమతి కావాల్సి వచ్చేది. ఆ కుటుం బాన్ని చూసి చుట్టుపట్ల వాళ్లు ముచ్చట పడేవాళ్లు.

రెండేళ్లు గడిచే సరికి శివ పది పాసయి రెసిడెన్షియల్ స్కూల్లో చేరాడు. శివరావుకి, పార్వతికి వయస్సు వస్తున్న లక్ష్మి బాధ్యత రెట్టింపు అయింది. లక్ష్మి స్కూలు నుంచి కాస్త ఆలస్యం అయితే స్కూలుకి వెళ్లటం చేయాల్సి వస్తోంది. రమకి తన బాధ్యత అత్తగారు తీసుకోవడం వలన కొండంత ధైర్యంగా ఉంది.

ఆ సమయంలో తల్లిదండ్రులు తమతో ఉండటం పెద్ద వరంగా భావించారు రమేశ్, రమలు. లక్ష్మి కూడా తను ఇంటికి వచ్చేసరికి అన్నీ అమర్చి పెట్టే మామ్మ అన్నా, పలకరించే తాతన్నా చాలా అభిమానంగా ఉండేది. తాము బందర్‌లో స్థిరపడకుండా హైదరా బాద్‌కి వచ్చి చాలా మంచి పని చేసామని ముసలి దంపతులు సంతోషించారు.

ఎప్పుడైనా రెసిడెన్షియల్ స్కూలు వాళ్లు పంపిస్తే, రమేశ్ వెళ్లి శివని తీసుకు వచ్చేవాడు. శివ ఉన్న కొద్ది రోజులు శివ ఏం కావాలంటే అది వండేవారు. ఎక్కడకి వెళ్తానంటే అక్కడకి తీసుకు వెళ్లేవారు. తను కూడా త్వరగా పది పాసైతే తనకి కూడా ఈ భోగం జరుగుతుంది కదా అని లక్ష్మి ఆలోచిస్తే, "అది కూడా రెసిడెన్షియల్ స్కూలుకి వెళ్తే మనకి తోచేదెల్లా" అని శివరావు దంపతులు బెంగపడజొచ్చారు.

రెండేళ్లు ఇట్టే గడిచి లక్ష్మి కూడా మెడిసిన్ చదువు కావాలను కోవడం వలన రెసిడెన్షియల్ స్కూల్లో ఆ పిల్లను చేర్చక తప్పలేదు ఆమె తల్లిదండ్రులకి.

ఆ తరువాతి కాలంలో అతని తల్లిదండ్రులు ఏదైనా చెప్పబోతే

(మిగతా భాగం పత్రికలో చదవండి)

## కథాపీఠం

## పురస్కారం వివరాలు

ప్రత్యేక న్యాయనిర్ణేతలు ఎంపిక చేసిన కథలకు **'కథాపీఠం పురస్కారం'** (రు.1,116/-) అందజేస్తున్నాము. దీంతోపాటుగా ఒక జ్ఞాపిక కూడా కథారచయితకు పంపడం జరుగుతోంది.

ఈ శీర్షికకు పరిశీలనార్థం కథలను ప్రత్యేకించి పంప వచ్చు. మాకు ప్రచు రణార్థం అందిన కథల నుంచి కూడా ఈ పురస్కారానికి కథలను ఎంపిక చేయడం జరుగుతోంది.

ఈ పురస్కారాన్ని ఎవ్వరైనా తమ తరఫునగానీ, తమ వారి తరఫునగానీ అందజేయ వచ్చును. అందుకుగాను **రు.1500/-** పంపవలసి ఉంటుంది.

- సం.

# 'కౌముది - రచన' కథల పోటీ - 2013 ఫలితాలు

**ప్రత్యేక బహుమతి (ఐదు వేల రూపాయిలు) పొందిన కథ :**

హింసాయా మా హింసాం గమయ - వి-రాగి (రాజమండ్రి)

**బహుమతి (ఒక్కొక్కటి 1500 రూపాయిలు) పొందిన కథలు:**

1. నానాటి బ్రతుకు - ఆకెళ్ళ శివప్రసాద్ (హైదరాబాదు)
2. ఆత్మావలోకనం
   - జొన్నలగడ్డ రామలక్ష్మి (హైదరాబాదు)
3. ఆ నలుగురు - కాకాని చక్రపాణి (సికింద్రాబాదు)
4. నీహారిక
   - భైరవభట్ల విజయాదిత్య (విజయనగరం)
5. యినవాళ్ళు - వారణాసి నాగలక్ష్మి (హైదరాబాదు)
6. టీ కప్పులో..
   - కె.వి.ఎస్.డి. శశికాంత్ (తణుకు)
7. మేలిముసుగు
   - యండమూరి కమలేంద్రనాథ్ (కాకినాడ)
8. తారుమారు - డి.కామేశ్వరి (హైదరాబాదు)
9. భీష్ములకి కొదవలేదు - ఎలక్ట్రాన్ (హనమకొండ)
10. మనసుకు రంగులు
    - యమున చింతలపాటి (హైదరాబాదు)
11. కుటీచకుడు - మంథా భానుమతి (హైదరాబాదు)
12. రెప్పపాటు ప్రయాణం
    - శారద పోలంరాజు (హైదరాబాదు)
13. సాయం - అనామకుడు (ముంబై)
14. పీర్ల కోనేరు - వాసుదేవ్ (విశాఖపట్నం)
15. వసర బంధాలు
    - పొన్నాడ సత్యప్రకాశరావు (విజయవాడ)
16. నిశ్శబ్దం - వక్కలంక సుబ్రహ్మణ్యం (హైదరాబాదు)
17. స్వధర్మేణి నిధనం శ్రేయః పరధర్మ భయావహః
    - గంటి భానుమతి (హైదరాబాదు)
18. పొద్దు వాలిపోయింది
    - విజయలక్ష్మి అత్తలూరి (హైదరాబాదు)
19. మనస్సాక్షి
    - గన్నవరపు నరసింహమూర్తి (విశాఖపట్నం)
20. శాంతము లేక - పి.వి.శేషారత్నం (హైదరాబాదు)

**సాధారణ ప్రచురణకు స్వీకరించిన కథలు:**

1. ఇష్టాయిష్టాలు - వసుంధర (హైదరాబాదు)
2. సందు - సిహెచ్.బృందావనరావు (విజయవాడ)
3. సాక్షి - శిరంశెట్టి కాంతారావు (పాత పాల్వంచ)
4. ఆహా! ఆజ్యం! - చిట్టిబాబు (హైదరాబాదు)
5. పరిష్కారం - భమిడిపాటి గౌరీశంకర్ (శ్రీకాకుళం)
6. గోరింటాకు - గోంగూర పచ్చడి
   - యస్.వివేకానంద (హైదరాబాదు)
7. సతీసావిత్రి - టి.శ్రీవల్లీ రాధిక (హైదరాబాదు)
8. గృహహింస - పాలపర్తి జ్యోతిష్మతి (నరసరావుపేట)
9. రామసీత - రాజ్‌కుమార్ నీలం (బెంగుళూరు)
10. కనుచూపు మేరలో - కన్నెగంటి అనసూయ (హైదరాబాదు)
11. నాన్నగారి కోటు - కీర్తిప్రియ (విశాఖపట్నం)
12. నిశ్శబ్దపు తెర - మంత్రవాది మహేశ్వర్ (హైదరాబాదు)
13. జడగంటల సవ్వడులు
    - దర్భా లక్ష్మీ అన్నపూర్ణ (బెంగుళూరు)
14. పాఠం - యెన్నం ఉపేందర్ (విశాఖపట్నం)
15. వల(యం) - మద్దాళి నిర్మల (విజయవాడ)
16. మ్మలగన్నయమ్మ - జి.ఎస్.లక్ష్మి (హైదరాబాదు)
17. మా మల్లవరం మావయ్య - సింహప్రసాద్ (హైదరాబాదు)
18. సమ్యక్ నిర్ణయం - కెమేరా విజయకుమార్ (రాజమండ్రి)
19. తల్లి గులాబి - మేడపాటి శ్రీనివాసరెడ్డి (రాజమండ్రి)
20. బాడీ సర్వీస్ - గండికోట వారిజ (పలమనేరు)
21. నాలుగు మెతుకులు - ఎనుగంటి వేణుగోపాల్ (జగిత్యాల)
22. వినాశాయచ దుష్కృతాం - కల్లూరి శ్యామల (బెంగుళూరు)
23. సాయం సంధ్య - స్వాతి శ్రీపాద (హైదరాబాదు)
24. నిజానికో అబద్ధం - డా.నారాయణ గరిమెళ్ళ (యు.ఎస్.ఎ)

విజేతలకు అభినందనలు!
పోటీలో పాల్గొన్న సాహితీమిత్రులకు కృతజ్ఞతలు!
ఈ కథలు కౌముది(వెబ్ మాసపత్రిక)లో వరుసగానూ, 'రచన' మాసపత్రికలో వీలునిబట్టీ ప్రచురించబడతాయి. కథల ప్రచురణ గురించి ఎలాంటి వత్తిడీ తేవద్దని కథకులను కోరుతున్నాము. అలా జరిగిన పక్షంలో ఆ కథల ప్రచురణ నిలిపివేయబడే అవకాశం మెండుగా ఉంటుందని మనవి!

కౌముది - రచన కథల పోటీ(2013)లో ప్రత్యేక బహుమతి (₹5000/-) పొందిన కథ

# హింసాయా మా హింసాం గమయ...

ఓ వైపు భౌతికంగా నక్షత్రగర్భాల్ని శోధించగలుగుతున్నా – మరోవైపు వదుల్చుకోలేని క్రీనీడలతో క్రిక్కిరిసిన మనిషి మనసులా ఉంది బయట ఇంకా కమ్ముకున్న చీకటి. కరెంటు బిల్లు కట్టలేదని పంచాయితీకి విద్యుత్ సరఫరా నిలిపివేయడంతో వెలగని వీధిదీపాలు – అందరి జీవితాల్లో ఆనందం నింప గలిగినా హద్దుల్లేని కొందరి స్వార్థం వల్ల వినియోగంలోకి రాని జ్ఞానంలా ఉన్నాయి. గూట్లోకి పాము చొరబడ్డట్టు పీడకల వచ్చిందో ఏమో ఎక్కడి నుంచో 'కీచు'మంటూ పిట్ట అరుపు. గుర్తొచ్చి రానట్టుండే శైశవస్మృతుల్లా – ఆకాశంలో మిణుకు మిణుకు మంటున్న చుక్కలు. ఆ జ్ఞాపకాల నడుమ అమ్మా నాన్నల ప్రేమలా – ఆ చుక్కల మధ్య మెరుస్తోంది వేగుచుక్క. పొద్దుగుంకినప్పటి నుంచీ నిలువుకాళ్ళపై ఉన్న నైట్ డ్యూటీ వాచ్‌మేన్‌కు ఆ శ్రమతో నిలువెల్లా చమాయించినట్టు – చీకటిని అంటుకుని అంతటా పల్చని పొగమంచు. మడుగులో నీటినీ, నాచునూ చీల్చుకుంటూ గట్టుకు సాగే నావలా – చీకటినీ, పొగమంచునూ చీల్చుకుంటూ దూరంగా ఉన్న గుడి మైకు నుంచి వస్తోంది ఘంటసాల భగవద్గీతా గానం. 'ప్రభో కృష్ణా! రణ రంగంలో అయినవారి రక్తం కళ్ళజూడలేను. వారి ప్రాణాలు తీయలేను. ఈ రాజ్యం నాకు వద్దు. ఈ రక్తపు కూడు నేను కతకలేను' అంటున్న అర్జునుడి దుఃఖార్తి – ఎంత ఆకలితో ఉన్నా, కలిసి వేటాడిన జంతువును తోటివాడు సొంతం కాజేసినా, వాడిని పడగొట్టగల బలమున్నా కలబడడానికి సంకోచించిన ఒకానొక ఆదిమ మానవుడి అంకురప్రాయమైన మనోమార్దవం, నాగరిక చింతన మరింత 'వికసిస్తున్న సవ్వడి'లా ఉంది.

✪ ✪ ✪

నిద్రలేస్తూనే భగవద్గీతా గానం వినబడటంతో సుగుణ 'తాతయ్య ఇది వింటూ ఇష్టమైన తాయిలం తింటున్న పిల్లవాడిలా మురిసిపోయేవాడు' అనుకుంది. ఇంద్రజిత్తు బాణం దెబ్బకు ప్రాణం కడబట్టిన లక్ష్మణుడికి ఆంజనేయుడు తెచ్చిన సంజీవినీ పర్వతం పునర్జీవితం ప్రసాదించినట్టు – నిరాశాస్పృహలతో కుంగిపోయిన వారిని మెరుపు తీగలుగా మలచే శక్తి గీతకు ఉందనే వాడు తాతయ్య. గీత ప్రపంచంలోనే అతి గొప్ప గ్రంథ మనీ, మానవజాతికి శ్రీకృష్ణుడు ప్రసాదించిన వరమనీ, అలాంటి భరతభూమిలో పుట్టడం మన అదృష్టమనీ పులకించిపోయేవాడు. ఎన్టీ రామారావు శ్రీకృష్ణుడి పాత్ర పోషణలో నితరసాధ్యుడనీ, గీతను గానం చేసిన ఘంటసాల వంటి మరో గాయకుడు పుట్ట లేదనీ, పుట్టబోడనీ, వారిద్దరూ తెలుగువారు కావడం తెలుగు వారందరికీ గర్వకారణమనీ ఛాతీ ఉప్పొంగుతుండగా చెప్పేవాడు.

డిగ్రీ చదివిన సుగుణకు చిన్నప్పటి నుంచీ సాహిత్యమంటే మక్కువ. బాలసాహిత్యం నుంచి నవలల వరకూ దొరికిందల్లా చదివేది. కాలేజీ రోజుల్లో వచన కవిత్వం రాసేది. ఇంట్లో చదవ డానికి ఏమీ లేకపోతే తాతయ్య చదివే ఆధ్యాత్మిక గ్రంథాలూ చదివేసేది. భగవద్గీత కూడా చదివింది కానీ గీతాసారం కొంత శర్థమయ్యీ, కొంత అర్థం కానట్టు ఉండేది. కానీ ఓసారి మాత్రం 'గీత' ఆమెకు ఉపయోగపడింది. తొమ్మిదో తరగతిలో క్లాస్ ఫస్ట్ వస్తానని గట్టి నమ్మకంతో ఉన్న ఆమె తీరా రెండో స్థానం మాత్రమే దక్కేసరికి ఏడుపు లంకించుకుంది. అప్పుడు తాతయ్య దగ్గరకు తీసుకుని బుజ్జగించాడు. 'గీతలో కృష్ణుడు చెప్పినట్టు – కష్టపడి చదవడమే నీ వంతు, నీకే ఫలితం రావాలన్నది నీ చేతుల్లో ఉండదు. కాబట్టి కుంగిపోకు. నువ్వు ఆశించింది పదో తరగతిలో సాధించడానికి ప్రయత్నించు' అంటూ ఊరడించాడు. ఫలితాన్ని ఆశించకుండా ఏదైనా చేయడమెలాగో ఆమెకు బోధపడలేదు. కానీ, తాను ఆశించిన క్లాస్ ఫస్ట్ తన స్నేహితురాలు వసంతకు వచ్చిందని అసూయపడకుండా ఉండటానికి మాత్రం తాతయ్య చెప్పింది సాయపడింది. తనను చూడగానే సంతోషంతో ముఖం పువ్వులా విచ్చుకునే వసంతపై మనసులో ముల్లులాంటి కుళ్ళు బుద్ధి నాటుకోకుండా అడ్డుపడింది. తమకు రావలసిన రాజ్యాన్ని కాజేసి, కష్టాల పాలు జేసిన దుర్యోధనుడిపై యుద్ధం చేయడానికే అర్జునుడికి మనసొప్పలేదు. అలాంటిది తనలాగే కష్టపడి చదివిన వసంతకు ఫస్ట్ వచ్చిందని తాను కోపం తెచ్చుకోవ డంగానీ, దాన్ని ద్వేషించడంగానీ తప్పు కదా అనిపించింది. అలా అనిపించాక గుండె తేలికపడింది.

✪ ✪ ✪

సుగుణ డిగ్రీ పూర్తి చేయగానే 'రోడ్డు పక్కనే పదెకరాల పొలం ఉంది. రెండు బోర్లున్నాయి. కుర్రాడు కూడా చదువుకున్నా

ఉద్యోగం కోసం వెంపర్లాడకుండా ఉన్న పొలంలోనే శ్రద్ధగా వ్యవసాయం చేసుకుంటున్నాడు. బుద్ధిమంతుడు. పిల్లను చేసుకుంటామని కోరి వచ్చారు. కట్నం అడగడంలేదు. పెట్టుపోతల గురించీ పట్టింపుగా లేరు. కాదనడానికి ఏముంది? దగ్గర్లో మా కళ్ళెదుట ఉంటావు. అదే ఉద్యోగస్తుడికిచ్చి చేస్తే ఎంత దూరాభారాన ఉంటారో తెలీదు. కడుపులో మెదిలినా కంట చూడడానికి ఉండదు' అంటూ తల్లితండ్రులు వారికి పూర్తిగా నచ్చిన సంబంధం గురించి చెపుతూనే పరోక్షంగా 'ఒప్పుకోమ్మా'ని సుతిమెత్తగా ఒత్తిడి చేశారు.

రామకృష్ణ సుగుణకూ నచ్చాడు.

ముంగిట కాసిని ముద్దబంతుల మొక్కలు, మల్లె, సన్నజాజి అంట్లూ కనీసం జామ చెట్టూ, కొబ్బరి చెట్టూ పెంచుకోలేని పట్నంలోని ఫ్లాట్ బతుకులంటే ఆమెకు ఎలాగూ ఇష్టం లేదు. అందుకే మ్మా నాన్నలు చెప్పిందానికి తలూపింది.

✪ ✪ ✪

ఇంకా భాష నేర్వని పురాతన మానవులెవరో భగాడ్గీతాగానానికి తాళం వేస్తున్నట్టు వంటింట్లోంచి 'బులక్ గులక్' మంటూ కవ్వంతో చిలుకుతున్న సవ్వడి వినిపించింది. 'ఈవిడకు ఎంత చెప్పినా అంతే. మీగడ విడిగా తీసి మిక్సీలో వేస్తే వెన్న వస్తుంది కదా! కష్టపడి చిలకడం ఎందుకన్నా వినదు. చిలుకుడు వెన్నకున్న కమ్మదనం మిక్సీ వెన్నకు రాదంటుంది. చూడ్డానికి ఒకేలా ఉన్నా దానికీ, దీనికీ మల్లెకూ, మొల్లకూ ఉన్నంత తేడా ఉందంటుంది' – అత్తగారి గురించి అనుకుంది సుగుణ.

పిల్లలిద్దరూ మంచి నిద్రలో ఉన్నారు. తల్లి పొదుగు కుడుస్తున్న దూడను పలుపుతాడు వేసి బలవంతంగా లాగేసినట్టు – అయిదేళ్ళ పెద్దాడిని రోజూ గాఢనిద్రలో ఉండగానే లేపాల్సి వస్తోంది సుగుణకు. హోలీ ఆడుతుండగా ఎవరో ఉండేలుబద్దతో రాయిని సంధించి కొట్టడంతో కుండ పగిలి రంగులు కలిపిన నీరు ఒలికిపోయినట్టు – వాడి లేత నేత్రపటలాల నుంచి కలలు ఒలికిపోతుంటాయి.

'అంత తొందరగా లేపకపోతే వాడు ఫస్ట్ క్లాస్ చదువుతున్న ఆ రాజమండ్రి స్కూలు బస్ వచ్చే ఏడున్నరకల్లా తయారు చేయడం కష్టం మరి. అలాగని ఊళ్ళో ఉన్న గవర్నమెంట్ స్కూల్లో చదివించడానికీ మనసొప్పదు. చదువు – బామ్మ చెప్పే పేదరాసి పెద్దమ్మ కథలా కాక – చేయని నేరానికి పోలీసులు ఇచ్చే కౌన్సిలింగ్‌లా మారిపోయింది. ఏం చేస్తాం? ఇవాళ తన పుట్టినరోజు కావడంతో వాడిని స్కూలుకి పంపడంలేదు. దాంతో సెలయేటి పయనం నదిలో కలిసే వరకూ నిరాటంకంగా సాగినట్టు వాడి కలలు వాడంతటవాడికి మెలుకువ వచ్చే వరకూ కొనసాగుతాయి' అనుకుంది సుగుణ.

రెండేళ్ళు దాటిన రెండో వాడినీ ఈ వేసవి తర్వాత ప్రీకేజీలో వేయాలనుకుంటున్నారు.

డ్రెస్సింగ్ టేబుల్ మీదున్న సెల్‌ఫోన్ మోగింది.

అవతలి నుంచి రామకృష్ణ. "మెనీ హ్యాపీ రిటర్న్స్" అంటూ పుట్టినరోజు శుభాకాంక్షలు చెప్పాడు.

"థాంక్స్. త్రీ ఫేజ్ కరెంటు తీసేసే టైమైందిగా – అరగంటలో వచ్చేస్తారా?" అడిగింది.

"వచ్చేస్తాలే" చెప్పాడు.

వ్యవసాయానికి విద్యుత్‌ను అర్ధరాత్రి తర్వాతే ఇస్తున్నారు. అదీ పట్టుమని ఆరు గంటలు కూడా ఉండడంలేదు. కంటికి రెప్పలా పంటను కాచుకునే రైతు కంటికి కునుకు కరువైనా ఓర్చుకుంటాడుగానీ పంట దెబ్బ తింటే తట్టుకోలేడు. రామకృష్ణ అలాంటి రైతే! అందుకే అరటి తోటకు తడి పెట్టడానికి బైక్‌పై పాలేరుని వెంటబెట్టుకుని రాత్రెప్పుడో వెళ్ళాడు.

✪ ✪ ✪

తాను తలస్నానం చేసి అమ్మ పంపిన కొత్త చీర కట్టుకున్నాక సుగుణ పిల్లలిద్దరినీ లేపింది. వాళ్ళకు స్నానాలు చేయించి, కొత్తబట్టలు వేసింది. పెద్దాడు కోరినట్టు – భూగోళం మీది జీవ వైవిధ్యాన్నీ, జీవన విశేషాల్నీ కళ్ళకు కట్టినట్టు చూపే ఛానల్ పెట్టి, ఇద్దరికీ పాయసం తినిపిస్తూ తానూ టీవీ చూస్తోంది. ఆ ఛానల్ చూసిన ప్రతిసారీ అందులో చూపే యదార్థ సన్నివేశాలను ఎంత కష్టపడి, ఎంత ఓపిగ్గా ఎదురు చూసి షూట్ చేసి ఉంటారోనని విస్తుబోతుంటుంది.

"అమ్మా! టైగర్" – పెద్దాడు యశ్వంత్ హుషారుగా అన్నాడు.

చిన్నాడు హేమంత్ అన్నను అనుకరిస్తూ, "అమ్మా! తైగల్!" అన్నాడు.

పెద్దాడిని 'చిచ్చుగాడు' అనీ, చిన్నాడిని 'బూడుగాడు' అనీ ముద్దుగా పిలుచుకుంటారు.

టీవీలో ఏదో అడవిలో రాత్రివేళ సంచరిస్తున్న పెద్దపులిని చూపుతున్నారు. దాని కళ్ళు ఆకలితో ఉన్న మృత్యుదేవత కబళం

(మిగతా భాగం పత్రికలో చదవండి)

వి-రాగి

# రమణకృత శృంగారానందలహరి

ప్రత్యేక రచన



కర్త, కర్మ, క్రియ – వీటి సమిష్టి ఫలితం వాక్యం. అలా వాక్యానికి మరో పేరు సృష్టి. ఆ సృష్టికి మూలం శృంగారం. సృష్టి సక్రమం కావడానికి శృంగారాన్ని అక్రమం కాకుండా ఆపే నియమాలెన్నో ఉన్నాయి. వాటి కారణంగానే సృష్టికి శక్తినిచ్చి సృష్టిలో జీవాన్ని నింపే రవికి ఆ శృంగారాన్ని కాంచడానికి అనుమతి లేదు.

లోచన, యోచన, ప్రయోజనం – వీటి సమిష్టి ఫలితం వ్యాఖ్య. వ్యాఖ్యా బిందు సింధువే కావ్యం. ఆ కావ్యం సక్రమం కావడానికి – భాషకి బాలవ్యాకరణం, భావానికి ప్రౌఢీకరణం అవసరం. రవి కాంచనిది కాంచగల కవి కారణంగా – ఆ కావ్యానికి ఓ అలంకారం శృంగారం.

సృష్టి కార్యమైన శృంగారం సామాన్యుణ్ణి కూడా రసికరాజుని చెయ్యగలిగినంత రసవత్తరం. సినిమాల్లో రెండర్థాల పాటలు, మాటలకూ – స్వలింగీయుల పిచ్చాపాటీలో అక్రమ శృంగార సంబంధాల కల్పనాచాతుర్యానికీ లభిస్తున్న ప్రాచుర్యానికి కారణమదే! సభ్యతను వ్యతిరేకించడానికి భయపడే సామాన్యులు – వాటిలో అసభ్యతను ఆమోదించనూలేరు, వాటిపట్ల ఆకర్షణను చంపుకోనూలేరు. అందుకని శృంగార చర్చలను కూడా వారు శృంగారమంత చాటు చేసుకున్నారు.

మాన్యులు పి.వి. నరసింహారావు – సామాన్యుల ప్రగతి కోసం ఆర్థిక విధానాల్ని నియమబద్ధంగా సరళీకృతం చేశారు. సామాన్యుల మానసిక ప్రగతి కోసం శృంగార శాఖా చంక్రమణాన్ని సభ్యబద్ధంగా సరళీకృతం చెయ్యాల్సిన అవసరం కూడా మనకుంది. కానీ పిల్లి మెడలో ఎవరు గంట కడతారు?

బుడుగు అల్లరి భాగవతం. నేతలకు చురకలు బేతాళ పంచవింశతికం. అప్పులెగవెయ్యడం ఋణానందలహరి. చలనచిత్రాల తీరుతెన్నులపై విసుర్లు విక్రమార్కుడి మార్కు సింహాసనం. హత్యలకు కంట్రాక్టు వచన కవిత. ఇలా తప్పులు ఒప్పులై, తిట్లు దీవెనలై, నేరం రసవత్తరమై – ఆరోగ్యవంతంగా అలరించే మా రమణయ్య మంత్రి సాహితీప్రతాప మేమని చెప్పగలం? తాను పులిసవారీ చెయ్యగల మహామనీషి అయుండీ – ఎలుకగా మారి పిల్లి మెడలో గంట కట్టి ఆ పిల్లి చేతే సెబాసనిపించుకోగల చాతుర్యమాయనది.

కావ్యాతురాణాం నభయం నలజ్జా అన్న స్ఫూర్తితో ముళ్లపూడి వెంకటరమణ 'శృంగార శాఖా చంక్రమణం' తలపెట్టారు. అందుకాయన దేశవిదేశాల కవి పండితుల కోట్లు (కొటేషన్లు) ధరించారు. పురాణేతిహాసాల వలపుల్ని తలపించారు. నస తరంగిణి, కందుకూరి జనార్దన శతకాలు వినిపించారు. కాళిదాసు, యతి వంటివారి పాయింట్లకు కేళిదాసు, రతి వంటివారి జాయింట్లిచ్చారు. 'కుచాగ్రబుద్ధి'తో – రంభోగం, ఉపమాన భంగం – వంటి పదప్రయోగాలు చేశారు. 'చెరువులా ఉన్న జీవితాన్ని సెలయేరులా పరుగెత్తించే' పిట్టకథలు చెప్పారు. మనిషిలో 'రెండు తనాన్ని'– 'వీడిల్లు సింగారంగానూ' అనేలా వివరించారు. ఆదితాళం నుంచి ఆదిసాహిత్యం దాకా పరిణామదశని దార్శనీకరించారు. సృష్టికర్తని 'ముజ్జగాల బొజ్జ'పైకి జారవేశారు. 'శిరోజాల్ని ఉరోజాలపై ఆరేశారు'. లక్ష్మణకవిని భర్తృహరి దులిపిన బుల్లోణ్ణి చేశారు. 'శృంగారావసరాలు లేని వయసులో ఒకరినొకరు ప్రేమించుకోవడమే అత్యుత్తమ శృంగారం' అంటూ మైథునాన్ని వదిలి మిథునాన్ని ప్రస్తావించారు. చివరగా అసలు సిసలు శృంగార చేష్టల జాబితా ఇచ్చి తానొక శృంగారమూర్తిగా మన మనసుల్లో శాశ్వతంగా నిలచిపోయారు.

రమణ రాతలకు బాపు చేతలు రమణాత్మకం కావడం సాధారణం. ఈ కావ్యంలో రమణ చేతిరాత కేవలం ఉత్తర'ప్రజ్ఞ' ఐతే – బాపు చేతిరాత మొత్తం పుస్తకానికి దక్షిణగా విస్తరించింది. ఎప్పటిలాగే ముఖచిత్రంతో సహా ఈ కావ్యంలో ప్రతి చిత్రం ఓ విచిత్రమే! వాటిలో 14వ పేజీలో ఆండాళు బొమ్మ మరింత

(మిగతా భాగం పత్రికలో చదవండి)

వసుంధర

# తిలోదకం

కథాపీఠం

**బిడ్డకు రెక్కలొస్తే అవే తిలోదకాలు!**

**- వసుంధర**

"గమ్‌కీ అంధేరే రాత్‌మే
దిల్ కో న బేఖరార్ కర్
సుబహ్ జరూర్ ఆయెగీ
సుబహ్ కా ఇంతిజార్ కర్"

ఎప్పుడూ చెపుతూ వుండే మీరా -

"ప్రతి రాత్రి తర్వాత ఉదయం రాక తప్పదు. ఉదయానికి రాత్రికి మధ్య ఎంతో జీవితం వుంది. దుఃఖభరితమైన రాత్రి గురించి వృథ చెందడం కంటే ఉదయాన రాబోయే వెలుతురు గురించి నిరీక్షించు జీవితాన్ని అనుభవించు"

భగవద్గీత వినపడవలసిన ఆ సమయంలో - ఆ యింట్లో వీడియోలో నుంచి ఆ పాట మంద్ర స్థాయిలో వినపడుతోంది. ఆయన కిష్టమయిన ఆ పాటలో లీనమయినట్లుగా ప్రశాంతంగా - భావరహితంగా వుంది ఆ వదనం. జీవరహితమైన ఆ మొహాన్నే తదేకంగా చూస్తూ - కొనగోటితో బుగ్గలు మీదుగా జాలువారే కన్నీటిని విదిలిస్తూ - రెప్పవాల్చకుండా - పరిసర ప్రాంతాలనే మర్చిపోయి నిశ్చలంగా కూర్చొని వుంది ఆమె. జీవనగమనంలో ఎన్నో ఒడిదుడుకులని ఎదుర్కొని తీరానికి ఆవల చేరి అలసటతో నిద్దరోతున్నట్లున్న ఆ వ్యక్తి "మరింక లేదు - రాడు" అనే భావనే ఆ హృదయంలో దుఃఖసాగరంలో అలలు రేపుతోంది.

✪ ✪ ✪

గోపాల్రావ్ బ్యాంక్‌లో ఆఫీసర్ మీరాబాయి ఎల్.ఐ.సీ.లో సెలెక్ట్ అయి వుద్యోగం ఆర్డర్స్ కోసం ఎదురు చూస్తోంది. పెళ్ళి చూపుల్లో - కళ్ళతోనే మాట్లాడుకోవడం - చూసుకోవడం తప్పించి కనీసం మాట్లాడుకోలేదు. చూపుల్లోనే యిద్దరి భావాలు కలిశాయి. పెళ్ళయిన తర్వాత అదో కొత్తలోకం - ఇద్దరికే పరిమితం. అన్ని రకాల రసా స్వాదనలు - కష్టసుఖాలు అనుభవించాలి. జీవన నావకి ఒకరు చుక్కాని అయితే మరొకరు నావికుడు. ఇద్దరి అభిప్రాయం యిదే!

ఒకరోజు సాయంత్రం గోపాల్రావ్ యింటికి వచ్చేసరికి "నాకేదో అనుమానంగా వుందండీ. డాక్టరుగారి దగ్గరకు వెళదామా?" అంది మీరాబాయి.

ఇద్దరు వెళ్ళారు. లేడీ డాక్టరు పరీక్ష చేసి మీరాబాయి అనుమానాన్ని ధృవీకరించింది.

ఇంటికి వెళ్ళగానే "మన అనుబంధానికి ప్రతీకగా - మన రక్తం పంచుకొని పుట్టి పసితనపు చేష్టలతో, మన బాల్యాన్ని మళ్ళీ గుర్తుచేయబోతుంటే ఎంత ఆనందంగా ఉండాలండీ? మీరేమో అదేమీ పట్టనట్లు ఉదాసీనంగా వున్నారు!" అంది మీరాబాయి.

"ఉదాసీనత కాదు మీరా! భుజాల మీద పడపోయే క్రొత్త బాధ్యత గురించి ఆలోచిస్తున్నానంతే" అన్నాడు గోపాల్రావ్.

"పిల్లలు పుడితే - ఇల్లు కళకళలాడబోతుందని ఆనందిస్తారు కానీ మీరేమో యిప్పుడే బాధ్యత అంటారు?"

"ఆడ-మగా ఎవరైనా ఒకటే! ఈ రోజుల్లో పిల్లల్ని పెంచటం కత్తి మీద సాము లాంటిది. చదువుకొని - వృద్ధిలోకి వస్తే మనకంటే అదృష్టవంతులు వుండరు. కానీ నేటి సమాజంలోని దుష్ప్రభావాలు ఏమాత్రం వంటబట్టినా మనకంటే దురదృష్టవంతులు మరొకరు వుండరు. అంతే తప్పించి పిల్లలంటే యిష్టపడని వాళ్ళు ఎవరు వుంటారు?"

"కొంతవరకు పిల్లల గుణగణాలు మన పెంపకం మీద ఆధారపడి వుంటాయి. మన ఆశయాలకనుగుణంగానే పెంచుదాం. చదువు విషయంలో మాత్రం నిర్ణయం వాళ్ళకే

(మిగతా భాగం పత్రికలో చదవండి)

యండమూరి సత్యకమలేంద్రనాథ్

వదిలేద్దాం" అంది మీరాబాయి.

✪ ✪ ✪

"పిల్లలు యిద్దరు ఎదుగుతున్నారు. అమ్మాయి చూస్తుండగా డిగ్రీలోకి వచ్చేసింది. అబ్బాయి ఇంటర్‌లోకి వచ్చేశాడు. అమ్మాయి పెళ్ళి – ఆ తర్వాత వాడి చదువు. బాధ్యతలు పెరిగిపోతాయి. ఇప్పుడే ఎక్కడైనా స్థలం చూసి యిల్లు కట్టుకోవడం మంచిదేమో? ఆలోచించండి" అంది మీరాబాయి.

"మీరా! ఈ రోజుల్లో సిటీలో యిల్లు కట్టడం అంటే నువ్వనుకొనేంత సులువు కాదు. వర్కర్స్‌తో పడలేం. అంతకంటే ఏదైనా ఎపార్ట్‌మెంట్ చూసి కొనుక్కొంటే మంచిది" అన్నాడు గోపాల్రావ్.

"సరే మీ యిష్టం" అంది మీరా.

సుజాత మీరా కొలీగ్. సుజాత భర్త శాంతారామ్ వ్యాపారస్థుడు. స్నేహపాత్రుడు. దైవభక్తి చాలా ఎక్కువ. శాంతారామ్ తన ఏరియాలోనే గుడి కట్టించాడు. గుడి కూడా ఎప్పుడూ కలకలలాడుతూ వుంటుంది. నిత్యం పూజలు, సమారాధనలూ జరుగుతూ వుంటాయి.

మీరాబాయి – గోపాల్రావ్ కలిసి శాంతారామ్ యింటికి వెళ్ళారు.

ఇంటి విషయంలో – మీరాబాయి తన అభిప్రాయం వెలబుచ్చింది.

శాంతారామ్, "చూడండి మీరా గారూ! స్థలం కొని యిల్లు కట్టడం ఈ రోజుల్లో చాలా కష్టం. పనివాళ్ళతో వేగలేం. గోపాల్రావ్‌గారు చెప్పినట్లు మంచి ఎపార్ట్‌మెంట్ చూసి కొనుక్కొంటే మంచిది" అన్నాడు.

తర్వాత శాంతరామ్ స్వయంగా వెదికి వాళ్ళింటికి దగ్గర్లోనే ఫ్లాట్ చూసి చెపితే గోపాల్రావ్ అడ్వాన్స్ యిచ్చి స్థిరపరిచాడు.

✪ ✪ ✪

"అమ్మాయి డిగ్రీ అయిపోయింది. చదువు ఎంత వున్నా, అమ్మాయి అందంగా వున్నా ఈ రోజుల్లో కట్నకానుకలు ముఖ్యం. అందుకని మనం అమ్మాయి పెళ్ళి విషయంలో ప్రయత్నాలు మొదలు పెడితే మంచిదేమో?" అంది మీరాబాయి.

"నేను ఆ ప్రయత్నంలోనే వున్నాను. నాకా పెద్ద కులాల పట్టింపు లేదు. యోగ్యుడై వుండి. అలవాట్ల విషయంలో జతకుదిరితే చాలు. నా కోలీగ్స్‌కి కూడ చెప్పి వుంచాను. మన బంధువులలోని పెద్దమనుష్యులకి కూడ వుత్తరాలు రాయి" అన్నాడు గోపాల్రావ్.

ఆఖరికి ఎలాగైతేనేం తమ బంధువులలోని అబ్బాయికే యిచ్చి




**కథాపీఠం పురస్కారం పరిశీలనకై కథలకు ఆహ్వానం!**

*ప్రతీనెలా ఒక కథకు 'కథాపీఠం' పురస్కారం (రు. 1,116/–) అందజేస్తున్నాము. పాత, కొత్త రచయితలన్న తేడా లేకుండా నిర్దేశించుకున్న కొన్ని ప్రమాణాలకు అనుగుణంగా ఉన్న కథలను ఎంపిక చేస్తూ వస్తున్నాము. కొంతకాలంగా 'ఈ శీర్షికకు ప్రత్యేకంగా కథలు పంపవచ్చా?' అని కొందరు రచయితలు అడుగుతూ వస్తున్నారు. తప్పకుండా! 'కథాపీఠం' పురస్కారానికి తగినవనుకున్న కథలను రచయితలు ప్రత్యేకంగా పంపవచ్చు. పురస్కారానికి సరిపోవనుకున్న కథలను సాధారణంగా ప్రచురించ డానికి ఇష్టపడేవారు మాత్రమే ఈ శీర్షికకు కథలు పంపాలి. హామీ పత్రం, స్టాంపులంటించి స్వంత చిరునామా గల కవరు జతచేయ డం వంటి నిబంధనలు మామూలే!*

*మంచి కథలకు పురస్కారం ఇవ్వాలనే మా అభిలాషకు రచయితల సహకారం లభిస్తుందనే మా నమ్మకం!*

*– సంపాదకుడు*

పెళ్ళి చేసేశారు. అబ్బాయి వైజాగ్ స్టీల్ ప్లాంట్‌లో ఇంజనీర్. కూతురి పెళ్ళితో సగభారం తగ్గినట్లు ఫీల్ అయ్యారు గోపాల్రావ్ మీరాబాయి దంపతులు.

కొంత కాలానికి అబ్బాయి ఎంటెక్ పూర్తి చేసి బెంగళూర్‌లో ఎం.ఎన్.సి.లో జాయిన్ అయ్యాడు. తనతోపాటే పనిచేసి అమ్మాయిని యిష్టపడితే – అమ్మాయి తల్లిదండ్రుల్ని ఒప్పించి పెళ్ళి చేశారు గోపాల్రావు దంపతులు.

✪ ✪ ✪

ఆ నెలలో మీరాబాయి రిటైర్ అవ్వబోతోంది. గోపాల్రావ్ రిటైర్ అయి సంవత్సరం అయింది.

సాయంత్రం సుజాతా, శాంతరామ్ వచ్చారు. మాటల సందర్భంలో – "మీరాగారూ! ఈ నెలలో రిటైర్ అవ్వబోతున్నారు కదా! షష్టిపూర్తి కార్యక్రమం ఏదైనా వుందా?" అన్నాడు శాంతారామ్.

"ఆయనే చేసుకోని షష్టిపూర్తి నాకెందుకండీ!" అంది మీరాబాయి.

"తను అలానే అంటుంది లెండి – పిల్లలకి వుత్తరాలు రాశాను. వాళ్ళు వస్తున్నామని చెప్పారు. చిన్న ఫంక్షన్ ఏర్పాటు చేద్దాం. దీని తర్వాత మా యింట్లో ఇంకేం ఫంక్షన్స్ వుంటాయి కనక" అన్నాడు గోపాల్రావ్.

## చందాదారులకు మనవి!

ఇప్పటి నుంచీ కనీస చందా 24 సంచిలకు మాత్రమే స్వీకరించబడును.

పొడిగింపు చందాదారులకు కూడా ఇది వర్తిస్తుంది.

ఈ మార్పు మా-మీ సౌలభ్యం కోసం మాత్రమే నని గమనించగలరు!

– సంపాదకుడు

### చందాదారులు కండి!
### కొంత సొమ్ము ఆదా చెయ్యండి!

**స్వదేశీ చందా వివరాలు :**

~~12 సంచికలకు :: రూ 270 మాత్రమే!~~

~~(రూ 30 ఆదా!)~~

**24 సంచికలకు :: ₹ 510 మాత్రమే!**

**(₹ 90 ఆదా!)**

**36 సంచికలకు :: ₹ 765 మాత్రమే!**

**(₹ 135 ఆదా!)**

**48 సంచికలకు :: ₹ 1020 మాత్రమే!**

**(₹ 180 ఆదా!)**

**60 సంచికలకు :: ₹ 1275 మాత్రమే!**

**(₹ 225 ఆదా!)**

**100 సంచికలకు :: ₹ 2100 మాత్రమే!**

**(₹ 400 ఆదా!)**

**జీవిత చందా : ₹ 6000 మాత్రమే!**

**విదేశీ చందా వివరాలు :**

**సర్ఫేస్ మెయిల్ ద్వారా**

**12 సంచికలకు - US $ 66 (US $ 18** ఆదా!)

**60 సంచికలకు - US $ 330 (US $ 90** ఆదా!)

**జీవిత చందా - US $ 400**

**ఎయిర్ మెయిల్ ద్వారా**

**12 సంచికలకు - US $ 105 (US $ 18** ఆదా!)

**60 సంచికలకు - US $ 368 (US $ 90** ఆదా!)

**జీవిత చందా - US $ 450**

గమనిక : విదేశీ చందాదారులు తమ చందాను రూపాయలలో కూడా చెల్లించవచ్చును.

### చందా కూపను
**(కొత్త / బహుమతి / పొడిగింపు చందా)**

పేరు :..............................................................................................

పత్రిక పంపవలసిన

పూర్తి చిరునామా :

..........................................................................

..............................................................................................

..............................................................................................

..............................................................................................

ఫోన్ నెం. : పిన్ ☐☐☐☐☐☐

Sub. Code No. ☐☐☐☐

Amount ₹ ..................................................................

D.D/Cheque/M.O. No : ......................... Date.................

To be drawn in favour of "**M/s. RACHANA**" payable at **HYDERABAD.** For outstation cheques please add ₹ **50/-** (for amounts upto ₹ 1000/-) and ₹ **.65/-** (for amounts above ₹ 1000/-) towards Bank collection charges.

Receipt No. :

Date : Siganture

246

1-9-286/2/P,
రాంనగర్ గుండు దగ్గర; విద్యానగర్,
హైదరాబాద్ - 500 044
ఫోన్ : 040 - 27071500

Your e-mail ID : ...............................................................

Owned, Edited, Printed and Published by Y.V.S.R.S. Sai :: Phones : 2707 1500 (0) 2707 7599 (R)
Corporate Office Address : "YADLAPATI's HOME"; 1-9-286/2/P, Vidyanagar, Hyderabad - 500 044.
Printed at Charita Impressions, 1-9-1126/B, Azamabad, Hyderabad - 500 020.

# చంద్ర

## డస్ట్‌బిన్ కార్టూన్లు

(2012-13)




**మే డే విడుదల :: 1/4 డెమి :: 126 పేజీలు : వెల : ₹ 150/-**